

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా


Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 137 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 17, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

● ఒక్క అబద్ధం "100" తప్పిదాలు చేయిస్తుంది ● అబద్ధాల ఆదర్శ పురుషులే అక్రమార్కులు ● ప్రాణాలతో చెలగాటలాడే వ్యక్తులు అధికార హోదాలో ఉంటున్నారు ● వ్యవస్థలను అక్రమంగా నడిపించుటలో స్వార్ధపరులదే హవా ● అధికారులు తప్పులకు పాల్పడితే శిక్షలు ఉండవా ● న్యాయస్థానాల్లో నమోదు చేయబడుతున్న తప్పుడు కేసులు ● ప్రైవేట్ సంస్థలతో ప్రభుత్వ అధికారుల ఒప్పంధాలు ● తప్పులను సవరించడానికి బదులుగా స్వార్ధాన్ని బలపరుస్తున్నారు ● తప్పులలో మునిగిపోతున్న దేశాన్ని కాపాడేదెవరు ● అబద్దాలకు హద్దులు లేకుండా పోతే నిజాయితీ బతికేదెలా ● డాక్టర్ బరిగెల శివ

# సర్వం తప్పులకు.. సమాధానపరులెవరు !

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

అబద్ధం అనేది నిజాయితీని ఓడించాలనే క్రమంలో స్వార్థపరుల వ్యక్తిగత అభిప్రాయాలు బలపరచబడుతుండడాన్ని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా పరిగణించారు. ఒక్క అబద్ధం ఎన్ని తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందో కొన్ని కొన్ని సంఘటనలు చూస్తున్నప్పుడు ఎన్నో సత్య దూరమైన అంశాలు సత్యాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రభావితం చేస్తూ వ్యక్తుల స్వార్ధాలను బలపరుచబడే విధంగా శక్తికి మించిన ప్రయత్నాలను సాగిస్తున్నారని వాటిని తీవ్రంగా పరిగనించాల్సిందేనన్నారు. సమాజంలో తప్పులు చేస్తున్న వ్యక్తుల చుట్టూ అబద్ధాలు పలుకుతున్న అధికారుల చుట్టూ మోసపూరితమైన ఆధిపత్యం వలయాలు చుట్టుకుంటున్నాయని తెలుపుతూ ఒక్క అబద్ధం ఎన్ని అనర్ధాలకు దారితీస్తుందో తెలుపడానికి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. అధికార వర్గాలు పనికట్టుకొని అబద్ధాలు ఆడుతుండడం వ్యవస్థల మీద భారం పడడంతో పాటు సమాజంపై తీవ్రమైన మనస్థాపనతో కూడిన ఒత్తిడిని తీసుకువస్తుందన్న సంగతిని అబద్ధాలు ఆడుతున్న అధికారులు పసిగట్టలేకపోతున్నారని గుర్తు చేశారు. పదేపదే తప్పిదాలకు పాల్పడుతూ పదేపదే మోసాలకు పాల్పడుతూ పదేపదే అక్రమాలకు పాల్పడుతూ ఒక తప్పిదాన్ని ఒక్క మోసాన్ని ఒక్క అక్రమాన్ని వ్యవస్థల చుట్టూ తిప్పుతూ అధికార వర్గాలన్నీ అలాంటి విషయాలలో మిళితమైపోయి వ్యవస్థలకు సంబంధించిన ప్రధానమైన సమయాన్ని అబద్ధాలతో కూడిన అంశాలను నిజాలు చేయడం కోసం తెగతిప్పల పడుతున్నారన్నది నిజాయితీగా ఒప్పుకోవాల్సిన విషయమన్నారు. అన్ని విషయాలలో ఇబ్బందులను ఎదుర్కొనేది మాత్రం - మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు శుభవార్త..

రెండు కొత్త రైళ్లు ప్రకటించిన రైల్వే శాఖ

చర్లపల్లి-నర్సాపురం, నర్సాపురం-తిరుపతి మధ్య కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు

ఇప్పటికే ఉన్న ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ సర్వీసులుగా మార్చిన రైల్వే శాఖ

ఇండోర్-లింగంపల్లి-ఇండోర్ హంసఫర్ ఎక్స్‌ప్రెస్‌ను చర్లపల్లి వరకు పొడిగింపు

వారానికి మూడు రోజుల నుంచి రోజువారీ సర్వీసుగా మారిన కాకినాడ ఎక్స్‌ప్రెస్

ఏప్రిల్ చివరి వారం నుంచే అమల్లోకి రానున్న కొత్త రైళ్లు, మార్పులు

7



## మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన అసదుద్దీన్ ఒవైసీ



సాహిర్ లుధియాన్వి రాసిన కవితను సభలో వినిపించిన అసదుద్దీన్

బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్న అసదుద్దీన్

ఇది ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆరోపణ

7

## అవినీతి ఆరోపణలు నిజం

2

ఎస్సై ప్రవీణ్ కుమార్‌కు ఏఆర్ అటాచ్

విచారణలో ఆరోపణలు నిర్ధారణ... సీపీ ఉత్తర్వులు

## తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో భానుడు భగభగలాడుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత పెరుగుతుం డటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమో దవుతుండటంతో వాతావరణ శాఖ అత్యంత కీలకమైన హెచ్చరికలను జారీ చేసింది. ముఖ్యం గా నేడు, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు క్రమేపీ 1 నుంచి 2 డిగ్రీల వరకు పెరగొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వడగాలులు వీచే ప్రమాదం ఉంది.




## హాస్టల్స్ అవినీతి కనుమరుగు

ఆచార్య ప్రసాద్ కమిటీ నివేదిక పనికిరాదా

అవినీతిని ఆదర్శం చేయడం కోసం పెగతిప్పల పడుతున్న అధికారులు

అవినీతిపరుడైన ఇస్తారును కమిటీలో వేస్తున్న రిజిస్ట్రార్ రామచంద్రం

ఇస్తారు పై వేసిన కమిటీ నివేదికను మాయం చేసిన రిజిస్ట్రార్

వీసీ నమ్మిన వ్యక్తులందరూ వీసీని తెగ మోసం చేస్తున్నారు

విజిలెన్స్ అధికారులు చేయాల్సిన పని కేయూ అధికారులు కుస్తీ నీతి పడుతున్నారు

అవినీతిపరుల్ని రక్షించడానికేనా ఇన్ని ప్రయత్నాలు

విద్యార్థుల వినతి పత్రాలను చెత్తబుట్టలో పారేస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# అవినీతి ఆరోపణలు నిజం

**ఎస్సై ప్రవీణ్ కుమార్‌కు ఏఆర్ అటాచ్**

**విచారణలో ఆరోపణలు నిర్ధారణ... సీపీ ఉత్తర్వులు**

**ఎల్కతుర్తి, 16 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై ప్రవీణ్ కుమార్‌పై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో ఆయనను విధుల నుంచి తప్పిస్తూ ఏఆర్‌కు అటాచ్ చేశారు. వివరాల ప్రకారం, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం ఉత్తర్వులు జారీ చేసి, ఎస్సై ప్రవీణ్ కుమార్‌ను సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు. గత కొంతకాలంగా అక్రమ రవాణా వ్యవహారాలు, భూ వివాదాలు, సివిల్ పంచాయితీలలో జోక్యం చేసుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులకు పలు ఫిర్యాదులు అందాయి. దీంతో విచారణ చేపట్టగా ఆరోపణలు నిర్ధారణ కావడంతో సమగ్ర నివేదికను కమిషనర్‌కు సమర్పించారు. నివేదిక ఆధారంగా తక్షణ చర్యగా ఎస్సైను ఏఆర్‌కు అటాచ్ చేస్తూ విధుల నుంచి తప్పించారు. ఇదిలా ఉండగా, ఎస్సైపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. అవినీతి, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

# కేయూలో యూత్ ఫెస్టివల్



**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**


కాకతీయ విశ్వవిద్యాలయ స్థాయి యూత్ ఫెస్టివల్‌ను ఏప్రిల్ 17వ తేదీ (శుక్రవారం) ఉదయం 10:30 గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించనున్నట్లు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి హాజరవుతారు. అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి పాల్గొననున్నారు.

# సంక్షేమ పథకాలపై అవగాహనకు మండల సమావేశాలు

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి**

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**





**హన్మకొండ, 16 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మండల స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణ దశల ప్రకారం బిల్లులు సమయానికి చెల్లిస్తున్నామని, ఎక్కడా పెండింగ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి, ఇందిరానగర్, గుంటూరుపల్లి గ్రామాలు 100 శాతం పురోగతి సాధించడాన్ని అభినందించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను సర్పంచులు పరిష్కరించి సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, అవసరమైతే పాఠశాల భవనాల్లోకి తరలించాలని అన్నారు. ఆరోగ్య పరంగా గర్భిణీలు, చిన్నారుల పోషణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, టిబి నిర్మూలన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాదికి జిల్లాను టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాల్లో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి వ్యాప్తిని అరికట్టేందుకు సమిష్టిగా చర్యలు చేపట్టాలని, యువతను తప్పుదోవ పట్టించే అలవాట్లను నిరోధించాలని తెలిపారు. సమావేశం అనంతరం అంగన్వాడీ చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసి, ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శేషాద్రి, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, డీఈవో గిరిరాజ్ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, ఎంపీడీవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వం తప్పులకు సమాధానపరులెవరు

మొదటి పేజీ తరువాయి

నిజాయితీపరులేరన్న సంగతిని ఎవరు గమనించిన గమనించకపోయినా కాలం నిర్ణయించే తీర్పులో అసత్యపుపరులు అబద్దాల కోరులు,అక్రమాల రూపకర్తలు ఇరుక్కోక తప్పదనేది నిజాయితీగా గుర్తించాలన్నారు.అనాది కాలం నుండి సమాజంలో రాజకీయ నాయకులు ఇచ్చిన మాట తప్పడం అబద్ధాలకు పాల్పడడం మోసాలకు పాల్పడడం లాంటివి ఎక్కువ స్థాయిలో చూసి ఉండేవాళ్ళమని ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్రభుత్వ అధికారులే విపరీతమైన అబద్ధాలకు పాల్పడుతున్నారని నిజాన్ని అబద్ధం చేయడానికి అధికార వ్యవస్థలోని పలుకుబడిని ఎంతగా ఉపయోగించుకుంటున్నారో కొన్ని కొన్ని సంఘటనలు చూస్తున్నప్పుడు అధికారుల ఆధిపత్యపు పైచాచికం స్పష్టంగా కొట్టొచ్చినట్టు కనిపిస్తుందన్నారు.అధికార పదవులను కాపాడుకోవడానికి అధికారులు ఆడుతున్న అబద్దాల పోకడలు అధికారం వ్యవస్థనే కాకుండా కార్యాలయాల వ్యవస్థలను కాకవికలం చేస్తుందని తీవ్రంగా మందలించారు.రాజకీయ నాయకులు ఆడుతున్న అబద్దాలతో రాజకీయ వ్యవస్థకే కాకుండా ప్రభుత్వాలకు ఎక్కడ లేని వ్యతిరేకత వస్తున్నప్పటికిని అబద్ధాలు ఆడడం మాత్రం మానుకోలేకపోతున్నారని తెలిపారు.సందర్భానుసారంగా మాట్లాడే మాటల్లో కూడా విపరీతమైన అబద్ధాలు ఉంటున్నాయని మొత్తం మీదుగా సభ్య సమాజాన్ని అబద్ధపు మాటలతో నింపుతూ అసత్యపు మాటలను సత్యమనే విధంగా నమ్మించే ప్రయత్నం చేస్తుండడం ప్రభుత్వాలతో పాటు నాయకులు మానుకోవాలన్నారు.ప్రభుత్వాలు ఆడుతున్న అబద్దాల వల్ల సభ్య సమాజంలో జరిగే పరిణామాలు చాలా దారుణంగా తయారవుతున్నాయని వాటి వల్ల నిరుద్యోగం పెరిగిపోతూ విద్య తగ్గిపోతూ ఆరోగ్య సేవా పద్ధతులు అంతరించిపోతూ రైతాంగం తీవ్ర నిరాశపాలవుతూ ప్రభుత్వాలు ఆడుతున్న అబద్దాలను ప్రజలు పసిగట్టీలా చేస్తున్నాయన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఆడుతున్న అబద్దాల వల్ల వ్యవస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతూ అధికారులు అబద్దాలతో అధికారులకు లాభం చేకూర్చబడుతూ నష్టం అనుభవిస్తున్నది మాత్రం ప్రభుత్వ కార్యాలయాలు కార్యాలయాలకు సంబంధికులకన్న సంగతి నిజంతో కూడుకున్నదన్నారు.అధికార పైబాచికం ఎంతలా దిగజారిపోయిందంటే తప్పులను కూడా బహిరంగ లేఖలపై రాసే స్థాయికి చేరిపోయిందని దీన్ని బట్టి చూస్తే తప్పులన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎల్లప్పుడూ నిలిచిపోయే విధంగా అధికారిక నెంబర్లతో పాటు కార్యాలయం నెంబర్లను పొందుపరుస్తూ ప్రభుత్వ వ్యవస్థల పథనాలను అధికారులు అబద్దాలతో కలిపేస్తూ నిజాయితీని కనుమరుగు చేయడం కోసం అబద్దాలను బహిరంగంగా బలపరుస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.అబద్ధమే ఇంత చెలరేగి పోతే అధికారులు ఇంకా ఎంత చెలరేగిపోవాలో జ్ఞాపకం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మాట మీద నిలబడని అధికారులంతా అధికారిక కార్యాలయాల కాగితాలపై ఆధారాల రూపంలో తప్పులు ఒప్పులు చేస్తున్నారని హెచ్చరించారు.ఏ వ్యక్తికైనా ఏ నాయకునికైనా ఏ అధికారికైనా ఎంతటి మనిషికైనా అధికారంలో ఉన్నంతకాలం అబద్ధం అనేది కనిపించదని కొన్ని సందర్భాల్లో యుద్ధ ప్రాతిపదికన అబద్దాలను బలపరుస్తున్నప్పటికిని అదే నిజమైన భ్రమలో బ్రతికే అధికార యంత్రాంగం సుమారుగా 85 శాతానికి పై కలవన్నారు.నామరూపంలేని పదవుల మోజులో పడి వందల అబద్దాలతో పదవులను అనుభవించే బదులు ఒక్క నిజంతో అధికార పదవిని వదులుకున్న వ్యవస్థల దృష్టిలో కలకాలం నిలిచిపోగలరన్న సంగతిని మర్చిపోకూడదన్నారు. చరిత్రలను పసిగడుతున్నప్పుడు ఆనాటి మహనీయు లందరూ చరిత్రలో నిలిచిపోయే విధంగా అబద్దాలను కనుమరుగు చేసి నిజాలను బలపరిచారని నేటి కాలంలో చరిత్ర హీనులు అవడం కోసం నిజాలను కనుమరుగు చేస్తూ అబద్దాలను అక్రమ పద్ధతులను బలపరుస్తున్నారని వాటి మోజులో మానవ సంబంధాలను మానవ విలువలను స్నేహభావాలను నామరూపం లేకుండా చేస్తున్నారని వీటన్నిటికీ ప్రధాన కారణం అధికార హోదాను అనుభవించడం కోసం అడ్డగోలుగా ధనాన్ని పోగు చేసుకోవాలనే ధనాపేక్ష ప్రతి ఒక్కరిలో పేరుకుపోతుందని అధికారులు ఉన్నంతకాలం ఎగిసెగిసిపడుతూ అధికారం పోయాక మన వాళ్ళెవరో మంది ఎవరో పసిగట్టే సమయంలోనే మనల్ని ఎవరు పట్టించుకోలేరన్న సంగతిని ఎప్పుడు మర్చిపోకూడదన్నారు.ప్రధాన మంత్రులు మొదలుకొని ముఖ్యమంత్రి మొదలుకొని కేంద్ర రాష్ట్ర మంత్రులు కూడా ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నంతకాలం ప్రజల జీవితాలను పణంగా పెట్టుకొని పదవులు సంపాదించుకొని ప్రజాసేవలో అబద్దాలతో రెచ్చిపోతూ ప్రజలను విడమరుస్తున్నందున వాళ్లు ఆడిన అబద్ధాలు ప్రజాక్షేత్రం సాక్షిగా చరిత్రహీనులను చేస్తున్నారన్న సంగతిని అందరం గుర్తుంచుకోవాలన్నారు.అదేవిధంగా ప్రభుత్వ అధికారులు కూడా విలువ తక్కువ పనులతో వ్యవస్థలోని వ్యక్తులను విసిగిస్తుండడమే కాకుండా అధికార వర్గానికి అనుకూల వర్గాలను ఏర్పాటు చేసుకుంటూ అన్యాయమైన పద్ధతిని న్యాయబద్ధంగా కొనసాగిస్తూ అబద్ధపు సారాంశాలన్నిటిని నిజమైన సారాంశాలుగా సమాజానికి చేరవేయడం కొరకు సన్నిహితమైన వ్యక్తుల సహాయాన్ని తీసుకుంటున్నారని అలాంటివన్నీ మనం గుర్తించిన గుర్తించక పోయిన సమాజం గుర్తిస్తుందని, కాలం గుర్తిస్తుందన్న సంగతిని ఎవరు మర్చిపోకూడదన్నారు.చివరకు అబద్ధాలు పలకడం అనేది పతాక స్థాయివరకు పాకిందని అక్రమమైన ఆధారాలతో న్యాయ స్థానాల్లో లక్షల కొద్ది కేసులు వేయబడుతున్నాయని అవన్నీ అబద్ధపు ఆధారాలతో కూడుకొనినవేనని తెలుపుతూ దీన్ని బట్టి చూస్తే అబద్ధాలు అనేటివి ఎంత వేగంగా సమాజాన్ని ప్రభావితం చేస్తున్న సమాజాన్ని నాశనం చేస్తూ ప్రభుత్వాలను పతనం చేస్తూ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నాయో ఎవరో పసిగట్టకపోవడం చూడడానికే వికారంగా ఉందన్నారు.

# హాస్టల్స్ అవినీతి కనుమరుగు

**ఆచార్య ప్రసాద్ కమిటీ నివేదిక పనికిరాదా**

**అవినీతిని ఆదర్శం చేయడం కోసం పెగతిప్పల పడుతున్న అధికారులు**

**అవినీతిపరుడైన ఇస్తారును కమిటీలో వేస్తున్న రిజిస్ట్రార్ రామచంద్రం**

**ఇస్తారు పై వేసిన కమిటీ నివేదికను మాయం చేసిన రిజిస్ట్రార్**

**వీసీ నమ్మిన వ్యక్తులందరూ వీసీని తెగ మోసం చేస్తున్నారు**

**విజిలెన్స్ అధికారులు చేయాల్సిన పని కేయూ అధికారులు కుస్తీ నీతి పడుతున్నారు**

**అవినీతిపరుల్ని రక్షించడానికేనా ఇన్ని ప్రయత్నాలు**

**విద్యార్థుల వినతి పత్రాలను చెత్తబుట్టలో పారేస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో హాస్టల్స్ పరిపాలనలో క్షేత్రస్థాయి అవినీతి జరిగిందని విద్యార్థులు సమర్పించిన వినతి పత్రాల మేరకు కేయూవీసి ఆచార్య ప్రతాపరెడ్డి అవినీతిపరుల బాగోతాన్ని బయటపెట్టి విశ్వవిద్యాలయ హాస్టల్స్ సొమ్మును విశ్వవిద్యాలయ పరువును కాపాడడం కోసం కఠినంగా వ్యవహరిస్తూ ఫార్మసీ విభాగానికి చెందిన ఆచార్య ప్రసాద్ ఇతర ఆచార్య సభ్యులతో కమిటీ వేసి నివేదికను తెప్పించుకొని నివేదిక ఆధారంగా విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ చర్యలు చేపట్టే క్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాజీ హాస్టల్ డైరెక్టర్ ఎల్.పి రాజ్ కుమార్ పై వేయబడిన కమిటీని నిర్వీర్యం చేసి అవినీతి జరగలేదని నిరూపించడం కోసం మరొక కమిటీని వేసి కాలయాపన చేస్తుండటమే కాకుండా అవినీతిపరులను కాపాడడానికి రిజిస్ట్రార్ పడుతున్న తాపత్రయం అంతా ఇంతా కాదంటూ విశ్వవిద్యాలయంలో జోరుగా చర్చలు సాగుతున్నాయి.ఒకవైపు హాస్టల్లో క్షేత్రస్థాయి అవినీతికి పాల్పడి విద్యార్థుల సొమ్మును అక్రమ రూపంలో దోచుకున్న ఇస్తారు అనే వ్యక్తిపై గతంలో కమిటీ వేయబడి కమిటి నివేదిక రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరువేయవుడగా ప్రస్తా రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఇస్తారుతో జతకలిసి ఇస్తారు పై వేయబడిన కమిటీని మాయం చేశారని టీచింగ్ కార్యాలయంలో గాని పరిపాలన కార్యాలయంలో గాని నివేదిక లేకుండా మాయం చేసి ఇస్తారుని అవినీతి నుండి కాపాడాలని కమిటీ నివేదిక న్యాయం చేసిన విధానం స్పష్టంగా తెలియజేస్తుంది.ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో హాస్టల్ అవినీతిపై జరుగుతున్న విచారణ కోసం పలు కమిటీలు విచారణ కొనసాగిస్తుండగా ఇస్తారుని కేవలం కమిటీలో వేయడం అతని హాయంలో జరిగిన అవినీతి బయటకు పోక్కకుండా ఉండడం కోసం నవీన్ తో పాటు నిరంజన్ రెడ్డిని ఇతర ఇస్తారు సన్నిహితులను కాపాడడం కోసం కమిటీలో సభ్యునిగా పెట్టి అవినీతిపరులకు సహాయంగా నిలవడం కోసం రిజిస్ట్రార్ పడుతున్న ఆరాటం వీసీ ఎందుకు పసిగట్టలేకపోతున్నారని విశ్వవిద్యాలయ సమాజం తీవ్రంగా పరిగణిస్తుంది.కేవలం తూతూ మంత్రంగా విచారణ చేపడుతూ అసలు కోణాలను మరుగు చేస్తున్నారని ప్రస్తుతం విచారిస్తున్న విచారణ కమిటీలోని సభ్యులైన ఆచార్య మనోహర్ ఆచార్య వాసుదేవ రెడ్డి ఆచార్య వెంకటరామ్ రెడ్డి, ఏఆర్ ప్రణయ్ కుమార్ ఏ అంశాలను పరిగణలోనికి తీసుకొని విచారణ చేపడుతున్నారో విశ్వవిద్యాలయంలో ఎవరికి తెలియకుండా చేస్తున్నారని దీన్ని బట్టి చూస్తే పేద విద్యార్థుల సొమ్మును అవినీతి రూపంలో తిన్నటువంటి అధికారులను కాపాడడం కోసం జరుగుతున్న ప్రయత్నంలో భాగంగా విశ్వవిద్యాలయ సమాజం భావిస్తుంది.

**ప్రధాన సమస్యలు విచారణ**

అడ్వాన్సుల బిల్లులు జిఎస్టితో కూడిన వన్నింటిని యూనివర్సిటీ ఆడిట్ అనుమతులు పొందిందాయా ఏమైఉంటుంది అనేది ప్రధాన విచారం లోనికి రావాల్సి ఉంది. గత ఏడు సంవత్సరాలుగా అడ్డకాడి కూలీల అటెండెన్స్ జతపరుస్తూ వాళ్లకి అందించబడిన పేమెంట్స్ విచారణ జరగాల్సి ఉంది. గత రెండు సంవత్సరాలుగా జీఎస్టీ బిల్లులు జిఎస్టి లేని బిల్లులు వేరుచేసి విచారించి అవినీతి లెక్కలు తేల్చాల్సి ఉంది. టెండర్స్ అప్రూవల్ కాపీ కంపారిటివ్ స్టేట్మెంట్స్ వాటి కాపీలు పర్చేస్ కమిటీ వాటి అప్రూవల్ ఆధారాలను తీసుకొని అవినీతి విచారణ చేపట్టాల్సి ఉంది. టెండర్ అప్రూవల్ చైర్మన్ ప్రిన్సిపాల్ అయినప్పుడు టెండర్ లేని సందర్భంగా పాత పద్దతిలో కొనసాగిన బిల్లులకు విచారణలో భాగంగా నిజాయితీని ఎలా వర్తింపజేస్తు న్నారు. 2019 నుండి హాస్టల్స్ ఉద్యోగులు డైరెక్టర్ల అకౌంట్స్ ఫోన్ పే గూగుల్ పే ఆధారాలను ఎందుకు విచారణ చేపట్టడం లేదు. గత నెల జీతంలో 12 మంది అడ్డగాడి కూలీలు అదనంగా పనిచేస్తున్నారంటూ ఇది పోయారు ఇంతకాలం వాళ్ళ జీతాలు తీసుకున్న వ్యక్తులు ఎవరు.ఏడు సంవత్సరాలుగా ఎంతమంది అడ్డకాడి కూలీలకు జీతాలు ఇస్తున్నారు. ఏడు సంవత్సరాలుగా (డీఎఫ్ సి)డైలీ కలెక్షన్ రికార్డ్ నడిపింది ఎవరు? ఇప్పటివరకు ఎంత డబ్బు వచ్చింది విచారణ ఎక్కడ.

**జనరల్ బిల్లులన్ని మెస్ బిల్లులలో కలిపిన వ్యక్తి ఎవరు..**

ఈ విధంగా పై అంశాలను విజిలెన్స్ అధికారులచే విచారణ చేపట్టాల్సిన పోయి అవినీతిపరులను కాపాడడం కోసం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం విద్యార్థులకు వ్యతిరేక పాత్ర పోషిస్తూ విద్యార్థులు వినతి పత్రం సమర్పించి కమిటీలో నమోదు చేయొదన్న వ్యక్తిని బలవంతంగా కమిటీలో వేసి ఉద్యోగులను అతని అవినీతిని ఇతనే లెక్కలు మాయం చేసుకునే విధంగా సహాయపడుతున్నట్లుగా కేయూలో జరుగుతున్న హాస్టల్స్ సాదారాణ నీతి బయట పెడుతుంది.హాస్టల్స్ లో ఇస్తారు చేసిన అవినీతిపై వ్యక్తిగతంగా నమోదైన మహిళా వేధింపుల జైలు శిక్ష కేసు, క్రిమినల్ ,ఫోర్జరీ, చీటింగ్ ,అను కేసులపై వీసి ఆచార్య ప్రతాపరెడ్డి,రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం పత్రికాముఖంగా బహిరంగ చర్చకు రావాలని విద్యార్థి సంఘాలు జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# రూ.30 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ

**హైద్రాబాద్, 16 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

**నల్గొండ జిల్లా దేవరకొండలో అవినీతి ఘటన వెలుగుచూసింది. విద్యుత్ లైన్ల మరమ్మతులకు సంబంధించిన రూ.10 లక్షల బిల్లును ప్రాసెస్ చేసి పై అధికారులకు పంపేందుకు లంచం డిమాండ్ చేసిన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ) సిరికొండ సైదులు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో అక్టోబర్ 2025లో గాలివానకు దెబ్బతిన్న 33/11 కేవీ విద్యుత్ లైన్లను ఒక కాంట్రాక్టర్ పునరుద్ధరించాడు. ఈ పనులకు సంబంధించిన రూ.10 లక్షల బిల్లును మంజూరు చేసేందుకు సైదులు రూ.30 వేల లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, ఏప్రిల్ 16న ఏడీఈ కార్యాలయంలో ట్రాప్ నిర్వహించారు. లంచం డబ్బులు స్వీకరిస్తుండగా సైదులును పట్టుకొని, అతని వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. అవినీతి చర్యలకు పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి, జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు.**



# ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి





### వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

**(హనుమకొండ, కలెక్టరేట్.జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఈరోజు హన్మకొండ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పలు కీలక డిమాండ్లను కలెక్టర్ గారికి వివరించి వినతిపత్రం అందించడం జరిగింది. వారు స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణం చర్యలకు పూనుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్. రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర కార్యదర్శి హకీం నవీద్, ఏ.ఐ.ఎస్.ఎఫ్. హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహ రావు,
పి.డి.ఎస్.యు.హన్మకొండ అధ్యక్షులు బి.వంశీ కృష్ణ లు మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేపట్టడం వల్ల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా పాఠశాలల ఆవరణలోనే పాఠ్యపుస్తకాల విక్రయాలు జరపడం అనైతికమని, పాఠ్యపుస్తకాలు ముందస్తుగా అమ్మడమే కాకుండా విచ్చలవిడిగా ఎమ్మార్పీ ధరలకు మించి అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలుదోపిడి చేస్తున్నారని.దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇంకా ఫీజు నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా ఈ విద్యా సంవత్సరం నుండి అమలు చేయాలని, ప్రభుత్వం ఇటీవల కాలంలో ఒక కమిటీ వేసి కాలయాపన చేస్తుందని అది సరైనది కాదని వెంటనే నియమించిన కమిటీ ద్వారా పూర్తి సమాచారాన్ని సేకరించి ఈ విద్యా సంవత్సరం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి, ప్రభుత్వ విద్యాసంస్థల్లో తగిన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలాగే జిల్లాలో ఖాళీగా ఉన్న డీఈఓ, ఎంఈఓ, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. డిమాండ్లు:ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ముందస్తు అడ్మిషన్లను.అరికట్టాలి.పాఠశాలల ఆవరణలో పాఠ్యపుస్తకాల విక్రయాలను నిలిపివేయాలి.ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి.ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీచేయాలి.విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు
కోరాయి.ఈ.కార్యక్రమంలోపి.డి.ఎస్.యు.హన్మకొండ-వరంగల్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు బొజ్జ జ్యోతి, లావణ్య, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుపై అధికారులకు ఎంపీడీఓ సుమనా వాణి దిశానిర్దేశం





### అర్హులకు పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలి ప్రజాపాలన అభివృద్ధి పనులపై సర్పంచులు విముఖత వ్యక్తం

**హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, 16 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**


ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా హసన్‌పర్తి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం మండల స్థాయి సమీక్ష సమావేశం విస్తృతంగా నిర్వహించారు. ఎంపీడీఓ సుమనా వాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర గీతం "జయ జయ హే తెలంగాణ"తో సమావేశం ప్రారంభమైంది. సమావేశంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ స్థాయిలో అమలు చేయాల్సిన కార్యక్రమాలు, లక్ష్యాల సాధన, సంక్షేమ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించారు. ప్రతి గ్రామంలో పథకాలు సమర్థవంతంగా అమలు కావడంతో పాటు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీడీఓ సుమనా వాణి స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా, వేగంగా అందేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అధికారి అనురాధ రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచడంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. హౌసింగ్ ఏఈ లక్ష్మీపతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించలేని లబ్ధిదారులకు కాంట్రాక్టర్ల ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. విద్యుత్ శాఖ ఏడీ అశోక్ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన విద్యుత్ వైర్లను తొలగించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు హరిప్రసాద్ మాట్లాడుతూ హసన్‌పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిందని





పేర్కొంటూ, మండలంలోని విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చేరేలా తల్లిదండ్రులు, అధికారులు కృషి చేయాలని కోరారు. సబ్ఇన్స్పెక్టర్ సుజిత్ రెడ్డి రోడ్డు భద్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారం, పాలు పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎపిఎం దాసరి నారాయణ మాట్లాడుతూ నాగారం గ్రామంలోని శాంతి మండల సమైక్యకు ప్రభుత్వం లోను రూపంలో ఆర్టీసీ బస్సు అందించి ప్రతినెల రూ.69,465 ఆదాయం కల్పిస్తున్నదని తెలిపారు. మడిపల్లిలో నాటుకోళ్లు, పోటేళ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 800 మంది మహిళలకు వయోజన విద్య పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సర్పంచులు, స్థానిక సంస్థల సహకారం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం జయగిరి, పెంబర్తి గ్రామాల సర్పంచులు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, తాళ్లపెల్లీ కుమారస్వామిలు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు నిజమైన పేదల కలలను నెరవేర్చేలా పారదర్శకంగా అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ప్రజాపాలన అభివృద్ధి పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావిస్తూ కొందరు సర్పంచులు తమ విముఖతను వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ సమావేశంలో ఎంపిఓ కరుణాకర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ ప్రవల్లిక, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ అనిల్ కుమార్, హెచ్ వెంకటేశ్వర్లు (పిఆర్ ఏఈ), ఐసిడిఎస్ సూపర్వైజర్లు కల్పన, పద్మ, శిరీష, సర్పంచులు అనంతసాగర్ రామంచ వెన్నెల, అంబాల ప్రభాకర్ అర్వపల్లి, కల్లబోయిన సురేందర్ బైరాన్‌పల్లి, చల్ల రాకేష్ గంటూరుపల్లి, దేవేందర్ నునావత్ (హెచ్సీఎన్ తండా), తాళ్లపల్లి వెంకటేశ్వర్లు (జయగిరి), దండ్రి సాంబయ్య (కొత్తపల్లి), బుర్ర రంజిత్ కుమార్ (మడిపల్లి), గాజు కృష్ణవేణి (మల్లారెడ్డిపల్లి), సందరాజు లావణ్య సంతోష్ (నాగారం), తాళ్లపెల్లీ కుమారస్వామి (పెంబర్తి), రమ్య మేక (సీతంపేట), కూకట్ల సునీత (సీతానాగారం), బొక్క హరీష్ (సిద్ధాపూర్), ఆకారపు లచ్చమ్మ (సూదాన్‌పల్లి)తో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఈ. విద్యాసాగర్ రెడ్డి, తపస్సుమ్, జి. వెంకన్న, ఏ. అనూష, జె. అశోక్, ఏ. రవీందర్, ఎన్. సంపూర్ణ, ఆలోత్ రాజు నాయక్, బి. శ్రీభార్గవి, జి. ప్రశాంతి, పి. హేమలత, కే. హరిత, డి. సిరివెన్నెల, యాదగిరి, వి. ప్రభ, కరెంట్ ఏఈ శిరీష్ కుమార్, ఎపిఓ విజయ లక్ష్మి, ఏఈ తరుణ్ కుమార్, ఏఏఈ జి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 28వ వార్డు కౌన్సిలర్ సెంటర్ పార్టీ విజయకుమార్ అన్న గారిని మాదిగ యూత్ పోస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు పడిదల ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది మాదిగ యువతీ యువకులకు ఒక కులాల యువతీ యువకులకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి నిధులు ఇచ్చి వాళ్ళ నిరుద్యోగతకు వస్తే పలకాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ప్రతి ఒక్క నిరుపేదకు సాయం చేసే విధంగా ఈ ప్రభుత్వం తోడుండి నడవాలని ఆయన కోరారు.



- (సూర్యాపేట జై భీమ్ న్యూస్)

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



**హన్మకొండ, 16 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ మంత్రి రామకృష్ణ సునీతను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అదాలత్‌లోని కోర్టు సముదాయంలో ఉన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్, జస్టిస్ సునీతకు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమెకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన, న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన న్యాయం అందించేందుకు పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. ఈ మర్యాదపూర్వక భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

# వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం





**న్యూఢిల్లీ, 16 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

ఢిల్లీలో వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు సీతక్క, ఎంపీ కడియం కావ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు హాజరై ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన తన అనుభవాన్ని ఉపయోగించి ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో సమర్థవంతంగా ప్రస్తావించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ×రాష్ట్ర ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ఆయన విశేషంగా సేవలందించాలని పలువురు నేతలు ఆకాంక్షించారు.

# జయగిరి గ్రామానికి సమాన నిధులు కేటాయించాలి సర్పంచ్ తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు

**హసన్‌పర్తి, 16 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలుపై హసన్‌పర్తి మండలంలో ఎంపీడీఓ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశం లో జయగిరి గ్రామానికి సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో పాల్గొన్న జయగిరి గ్రామ సర్పంచ్ తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు గ్రామ అభివృద్ధి, నిధుల కేటాయింపులో ఉన్న అసమానతలపై తన అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లోపం ఉన్నట్లు కనిపిస్తున్నదని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు అందకపోవడం వంటి సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మహిళా సంఘాల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణలో కూడా తగిన ప్రోత్సాహం అందడం లేదని పేర్కొన్నారు. అభివృద్ధి నిధుల కేటాయింపులో కూడా స్పష్టమైన అసమానతలు ఉన్నాయని ఆరోపిస్తూ, జయగిరి గ్రామంతో పాటు సీతంపేట, మడిపల్లి, పెంబర్తి గ్రామాలకు తగిన ప్రాధాన్యం లభించడం లేదని తెలిపారు. కొంతమంది గ్రామాలకు అధికంగా నిధులు కేటాయిస్తుండగా, మరికొన్ని గ్రామాలు నిర్లక్ష్యం చెయ్యబడుతున్నాయన్నారు. ప్రతి గ్రామం రాజకీయాలకు అతీతంగా సమాన అభివృద్ధి అవకాశాలు పొందాలని, అధికార వ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరించడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సర్పంచ్‌కు, ప్రతి గ్రామానికి సమానంగా నిధులు, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌ల గ్రామాలకు ఎక్కువ ప్రాధాన్యం, ఇతర గ్రామాలకు తక్కువ నిధులు కేటాయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఇది వాస్తవమైతే ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. జయగిరి గ్రామానికి కూడా హసన్‌పర్తి మండలంలోని ఇతర గ్రామాల మాదిరిగానే సమానంగా అభివృద్ధి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. నిధుల విషయంలో ఒక్క రూపాయి కూడా తక్కువ కేటాయించినా, అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలను



కలుపుకొని ఆందోళనలు చేపట్టేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. రాజకీయ భేదాభిప్రాయాలను పక్కన పెట్టి గ్రామాభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జయగిరి గ్రామ అభివృద్ధి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అన్ని వర్గాలు, అన్ని రాజకీయ పార్టీలు కలసికట్టుగా పనిచేస్తే జయగిరి గ్రామం హసన్‌పర్తి మండలంలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మామునూర్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపై సమీక్ష



**వరంగల్, 16 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలోని మామునూర్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపై గురువారం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) అధికారులు సమగ్రంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులైన రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సౌత్ రీజన్) ఎం. రాజా కిషోర్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ / జీఎం (సీఐసీ) హైదరాబాద్ అచింత కుమార్ దత్తా, ఏజీఎం (ఇంజినీరింగ్--సివిల్) ఢ ల్యాండ్ మేనేజ్‌మెంట్ జి. నటరాజు పాల్గొన్నారు. అధికారులు తమ సందర్శనలో మామునూర్ ఎయిర్‌పోర్ట్‌లో రన్‌వే స్థితి, టెర్మినల్ సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించి, పునరుద్ధరణ మరియు అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. అవసరమైన మౌలిక వసతుల మెరుగుదలపై సూచనలు చేశారు. మామునూర్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి ద్వారా ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పరిశ్రమలు, పర్యాటక రంగాలకు ఊతమిస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, ఆర్డీఓ వరంగల్ సుమ, ఏడి సర్వే, ల్యాండ్ శ్రీనివాస్, ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, ఇతర శాఖల అధికారులు మరియు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

## ఎంపీ వేం నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ గౌడ్

**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**



ఇటీవల నిర్వహించిన రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. గురువారం ఆయన రాజ్యసభ సభ్యునిగా ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించిన వేం నరేందర్ రెడ్డికి వరంగల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నకరకంటి మోహన్ గౌడ్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, తెలంగాణ అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## రౌడీషీటర్లపై పోలీసుల కఠిన హెచ్చరికలు

### నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు







**వరంగల్, 16 ఏప్రిల్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ నగరంలో నేరాల నియంత్రణకు పోలీసులు దృఢంగా ముందడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఎస్పీ శుభం నగరాలే, మిల్స్ కాలనీ ఎస్‌హెచ్‌ఓ రమేష్ ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ సందర్భంగా రౌడీషీటర్లకు పోలీసులు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. నేరాల బాట విడిచి సన్మార్గంలో నడవాలని, మళ్లీ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు డేగకన్ను పెట్టారని, ఎవరైనా తిరిగి నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్‌హెచ్‌ఓ రమేష్ స్పష్టం చేశారు. నేర చరిత్రతో కుటుంబాల భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరిస్తూ, జీవనశైలిని మార్చుకుని ప్రశాంత జీవనం సాగించాలని సూచించారు. చట్టాన్ని గౌరవిస్తూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపాలని, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పోలీసులు తెలిపారు. నేర రహిత సమాజం లక్ష్యంగా వరంగల్ పోలీసులు ఈ చర్యలు చేపట్టగా, పాత నేరాలు పునరావృతం కాకుండా కఠిన నిఘా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# "జీన్ కాలుష్యం - సమాజంపై ప్రభావం" పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా, కాకతీయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) డా. రాధిక తిప్పని గురువారం (ఏప్రిల్ 16) హనుమకొండలోని ప్రాక్టీసింగ్ స్కూల్‌లో "జీన్ కాలుష్యం, దాని సామాజిక ప్రభావం" అనే అంశంపై అవగాహన ఉపన్యాసం నిర్వహించారు. ఈ విషయాన్ని బయోటెక్నాలజీ విభాగాధిపతి డా. టి. శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం విశ్వవిద్యాలయ పరిశోధన అవగాహనను పాఠశాల స్థాయి విద్యార్థులకు చేరవేయడం, అలాగే యంగ్ సైంటిస్ట్ అవార్డు గ్రహీతగా సమాజానికి సేవ చేయడమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా. రాధిక తిప్పని జన్యు ఇంజనీరింగ్, జీఎం పంటల ప్రాముఖ్యత, వాటి అవసరం, అలాగే సమాజంలో ఉన్న సవాళ్లను అవి ఎలా ఎదుర్కొంటాయన్న అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. కార్యక్రమంలో 8వ, 9వ తరగతులకు చెందిన సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొని, పాఠ్యాంశాలకు అతీతంగా శాస్త్రీయ అవగాహనను పొందారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, శాస్త్రీయ దృక్పథం పెంపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జఘన్, గణిత ఉపాధ్యాయురాలు రాధిక సహకారం అందించారు. ఎం.ఎస్‌సి బయోటెక్నాలజీ తుది సంవత్సరం విద్యార్థిని జయ శెల్లా పోస్టర్ ప్రదర్శన, ఫీడ్‌బ్యాక్ సేకరణలో సహకరించగా, ఎం.ఎస్‌సి బయోటెక్నాలజీ రెండవ సంవత్సరం, నాల్గవ సెమిస్టర్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. అదే విధంగా, లవత్ రాజేష్ నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం గొంగొప్పుల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, 9వ తరగతి విద్యార్థులకు బయోటెక్నాలజీపై ప్రాథమిక అవగాహన కల్పించినట్లు డా. టి. శాస్త్రి వెల్లడించారు.

# రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం



### హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శుభాకాంక్షలు

**హన్మకొండ, 16 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గురువారం ఢిల్లీలోని పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై, నరేందర్ రెడ్డిని అభినందిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వేం నరేందర్ రెడ్డి పెద్దల సభలోకి ప్రవేశించడం ఆనందకరమని తెలిపారు. ఆయన ప్రాతినిధ్యం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, ముఖ్యంగా వరంగల్ ప్రాంత అభివృద్ధికి కేంద్ర స్థాయిలో మరింత ప్రాధాన్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వరంగల్ మేయర్, వివిధ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాగా, వేం నరేందర్ రెడ్డితో పాటు తెలంగాణ నుంచి ఎన్నికైన మరో ప్రముఖ నాయకుడు అభిషేక్ మను సింఘ్వీ కూడా అదే రోజు రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఎన్నికైన మొత్తం 16 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేయడం విశేషం.



## "ఆయితెర-2026" జాతీయ స్థాయి ఇంజనీరింగ్ ఫెస్ట్‌కు సిద్ధమైన కాకతీయ విశ్వవిద్యాలయం

**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ స్థాయి వార్షికోత్సవం "ఆయితెర--2026"ను ఏప్రిల్ 17 నుండి 19 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, ఫెస్ట్ అధ్యక్షుడు ఆచార్య ఎన్. రమణ తెలిపారు. ఈ ఫెస్ట్ ప్రారంభ కార్యక్రమం ఏప్రిల్ 17వ తేదీ (శుక్రవారం) ఉదయం 10:30 గంటలకు విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరగనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి హాజరవుతారు. అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, డీన్ ఆచార్య ఎం. సదానందం పాల్గొననున్నారు. విశిష్ట అతిథిగా, కీలక ఉపన్యాసకర్తగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ కు చెందిన ఆచార్య పి. శ్రీహరి రావు పాల్గొంటారు. మొదటి రోజు టెక్నికల్ ఈవెంట్స్ నిర్వహించబడతాయి. ఇందులో ప్రాజెక్ట్ ఎక్స్‌పో, పోస్టర్ ప్రెజెంటేషన్, టెక్నికల్ క్విజ్, సిఏడి డిజైన్ పోటీ, లోగో గెస్, సర్క్యూట్ ఛాలెంజ్, ఇంజిన్ అనాటమీ వంటి పోటీలు నిర్వహించనున్నారు. రెండవ రోజు (ఏప్రిల్ 18) టెక్నికల్ ఈవెంట్స్‌తో పాటు రీల్స్ కాంటెస్ట్, ఫోటోగ్రఫీ, రంగోలి, పెయింటింగ్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. మూడవ రోజు (ఏప్రిల్ 19) పూర్వ విద్యార్థుల సమ్మేళనం, ముగింపు సమావేశం నిర్వహించబడుతుంది. ప్రారంభ కార్యక్రమం విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరగగా, రెండవ మరియు మూడవ రోజుల కార్యక్రమాలు ఇంజనీరింగ్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఇప్పటికే నగరంతో పాటు ఇతర ప్రాంతాల నుండి సుమారు 20 ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ ఫెస్ట్‌కు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆచార్య రమణ తెలిపారు.

# జాగృతి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో భావోద్వేగభరితంగా ఫేర్వెల్ డే వేడుకలు







**మధుర జ్ఞాపకాల మధ్య విడిపోతున్న విద్యార్థినులు**
**ఆనందం, ఆవేదన కలగలిపిన ప్రత్యేక వేడుక**

**భీమారం / జై భీమ్ న్యూస్ :**

భీమారం లోని జాగృతి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ డివిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఫేర్వెల్ డే వేడుకలు భావోద్వేగాలతో నిండిన అద్భుతమైన ఘట్టంగా నిలిచాయి. చివరి సంవత్సరం విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం కళాశాల కుటుంబంలో ఆనందం, ఆవేదనలను సమానంగా కలగలిపింది. ఫంక్షన్ హాల్ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ ఆకర్షణీయంగా అలంకరించబడింది. రంగురంగుల లైటింగ్స్, సృజనాత్మక డెకరేషన్స్ మధ్య విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొంటూ ఈ వేడుకలను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. అదే సమయంలో, కళాశాల జీవితానికి వీడ్కోలు పలుకుతున్న క్షణం దగ్గరపడుతుండటంతో వారి కళ్లలో భావోద్వేగం స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఫేర్వెల్ అనేది ముగింపు కాదని, అది ఒక కొత్త జీవిత ప్రయాణానికి ప్రారంభమని పేర్కొన్నారు. కళాశాలలో గడిపిన రోజులు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించి, జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ, డిగ్రీ దశ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన మలుపని వివరించారు. ఈ దశలో నేర్చుకున్న పాఠాలు భవిష్యత్తు విజయాలకు పునాది అవుతాయని చెప్పారు. క్యాంపస్ ప్లేస్మెంట్ల ద్వారా వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థులను ఉదాహరణగా చూపుతూ, వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కూడా కృషి చేయాలని సూచించారు. తమ కుటుంబం, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉమాపతిరావు, డైరెక్టర్లు రవీందర్, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, సునీల్, రాజు తదితరులు విద్యార్థినులకు పలు సూచనలు అందించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మహేందర్ మాట్లాడుతూ, విద్యే మనిషిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని, చదువు ద్వారా ఏ కష్టాన్నైనా ఎదుర్కొనే శక్తి వస్తుందని అన్నారు. విద్యార్థులు తమ కుటుంబాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా కామర్స్ విభాగానికి చెందిన శ్రీకాంత్ చెప్పిన "జాగృతి వెలుగులు" అనే శీర్షిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో విద్యార్థి జీవితం, విలువలు, కష్టాలు, విజయాలు వంటి అంశాలను సృజనాత్మకంగా ప్రతిబింబించడంతో గెస్ట్‌లు, అధ్యాపకులు, విద్యార్థినులు మంత్రముగ్ధులయ్యారు. కళాశాలలో నిర్వహించిన వివిధ పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకున్న వారికి, జిల్లా, రాష్ట్రస్థాయి, యూనివర్సిటీ స్థాయిలలో స్పోర్ట్స్ లో ప్రైస్ లు తెచ్చిన వారికి జాతీయ స్థాయిలో కళాశాల పేరు ను తీసుకెళ్లిన విద్యార్థినీలకు కళాశాల డైరెక్టర్స్ అభినందిస్తూ వారికి మెమోటోస్,సర్టిఫికెట్స్ కళాశాల పిడి కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రధానం చేశారు. విద్యార్థినులు మాట్లాడుతూ, ఈ కళాశాల తమకు కేవలం విద్యనే కాకుండా జీవిత విలువలను కూడా నేర్పిందని తెలిపారు. ఎలా చదవాలి, ఉద్యోగాలకు ఎలా సిద్ధమవ్వాలి, జీవితంలో సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాల్లో కళాశాల మార్గనిర్దేశం చేసిందని పేర్కొన్నారు. ప్రతి లెక్చరర్ తమను తల్లిదండ్రుల్లా ఆదరించారని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఫేర్వెల్ వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు పాటలు, నృత్యాలు, నాటికలు, ఫ్యాషన్ వాక్స్ వంటి ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. డ్యాన్స్ ప్రదర్శనలు సభను ఉర్రూతలూగించగా, కొన్ని భావోద్వేగభరిత గీతాలు వాతావరణాన్ని మరింత హృద్యంగా మార్చాయి. స్నేహితులతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థినులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని కన్నీటి వీడ్కోలు పలికారు. "ఇక్కడి రోజులు తిరిగి రావు, కానీ జ్ఞాపకాలు ఎప్పటికీ మాతోనే ఉంటాయి" అంటూ పలువురు విద్యార్థినులు భావోద్వేగంగా స్పందించారు. మొత్తంగా జాగృతి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన ఈ ఫేర్వెల్ డే వేడుకలు విద్యార్థినుల జీవితాల్లో ఒక చిరస్మరణీయ అధ్యాయంగా నిలిచాయి. ఆనందం, బాధ, ఆశలు–మొత్తం కలగలిపిన ఈ వేడుక వారికి జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా మారింది.

# తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి - కేటీఆర్






**హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన "కేసీఆర్ క్రికెట్ కప్ -- 8వ ఎడిషన్" పోటీల విజేతలకు హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో చెక్కులు, ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో సమగ్ర క్రీడా పాలసీ అవసరమని, రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్న కేసీఆర్ క్రికెట్ కప్ స్ఫూర్తితో వచ్చే సంవత్సరం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ గులాబీ శ్రేణులు, కాకతీయ క్రికెట్ అకాడమీ సభ్యులను అభినందించారు.

**ఓరుగల్లు క్రీడాకారులకు ప్రోత్సాహం - దాస్యం వినయ్ భాస్కర్**

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత 8 సంవత్సరాలుగా కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. హనుమకొండ జిల్లా పరిధిలోని పేద క్రీడాకారులకు చేయూతనందిస్తూ, వారి ప్రతిభను వెలికి తీసేందుకు ఈ టోర్నమెంట్ దోహదపడుతోందని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను, నిర్వహణలో భాగమైన కాకతీయ క్రికెట్ అకాడమీ బృందాన్ని అభినందించారు.

**విజేతలకు చెక్కులు, ట్రోఫీలు ప్రదానం**

కేసీఆర్ క్రికెట్ కప్ 8వ ఎడిషన్ పోటీల్లో 51వ డివిజన్ జట్టు విజేతగా నిలవగా, 49వ డివిజన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. కేటీఆర్ చేతుల మీదుగా విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. డిపార్ట్‌మెంట్ క్రికెట్ విభాగంలో అంజలి కిడ్నీ కేర్ సెంటర్ హాస్పిటల్ జట్టు విజేతగా నిలవగా, సంకీర్తన హాస్పిటల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. వారికి కూడా ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ క్రికెట్ అకాడమీ ఫౌండర్ చైర్మన్ ఫారుక్ అలీ, సభ్యులు మాజీద్, వీరు, సిరాజ్, రాజేష్, రాంబాబు, అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు బోయినపల్లి రంజిత్ రావు, ఫిరోజ్, బొంగు అశోక్ యాదవ్ తదితరులు, నాయకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యునిగా వేము నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**అభినందనలు వెల్లువ**

**న్యూఢిల్లీ / జై భీమ్ న్యూస్ :**



ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో రాజ్యసభ సభ్యునిగా వేము నరేందర్ రెడ్డి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఆచార్య గాదె దయాకర్ (తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ అప్పీలేట్ అథారిటీ మెంబర్, కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు) , ఆచార్య గాదె సమ్మయ్య (ఫార్మసీ విభాగం, కాకతీయ యూనివర్సిటీ) నరేందర్ రెడ్డి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్తగా రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వేము నరేందర్ రెడ్డి, తనపై నమ్మకం ఉంచిన పార్టీ అధిష్టానం, రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రజల ఆశలు నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# పెరుగుతున్న ఊపిరితిత్తుల వంశపారం పర్య క్యాన్సర్ల ముప్పు

**ముందస్తు స్క్రీనింగ్ అత్యాధునిక చికిత్సలు అవసరం**
**డాక్టర్ కంచర్ల హరీష్**



**హన్మకొండ / జై భీమ్ న్యూస్ :**

ఒకప్పుడు ఊపిరితిత్తులు క్యాన్సర్ అంటే కేవలం ధూమపానానికి మాత్రమే సంబంధించిందని భావించేవారు. కానీ ప్రస్తుతం ధూమపానం చేయని వారిలో యువతుల కూడా ఈ వ్యాధి ఎక్కువగా నిర్ధారణ అవుతుండడం వైద్యం నిపుణులలో తీవ్రతను కలిగిస్తుంది కన్సల్టెంట్ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్ డాక్టర్ కంచర్ల హరీష్ అన్నారు. గురువారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కంచర్ల హరీష్ మాట్లాడుతూ ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులు ప్రొఫైల్లో గణనీయమైన మార్పును మేము చూస్తున్నాం. ధూమపానం చేయని వారు యువకుల్లో కూడా ఎక్కువగా వ్యాధి బారిన పడుతున్నారు. ముఖ్యంగా వంశపరశీపర్య క్యాన్సర్లలో జన్యుపరమైన కారణాలు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తు స్క్రీనింగ్ చేయడం వలన లక్షణాలు కనిపించక ముందే ముప్పు పొంచి ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చు. ఇది చికిత్స ఫలితాలను గణనీయంగా మెరుగుపడుతుంది అని అన్నారు. యశోద గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ గత మూడు శతాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ రాజ్ కుమార్ మిశ్రా, అసిస్టెంట్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చర్ప భోజరావు కృషితోనే ఏటూరునాగారం కు బస్సు డిపో మంజూరు

**టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ దేవా నాయక్ వెల్లడి**

**ఏటూరునాగారం ఏప్రిల్ 16: మన భద్రాద్రి న్యూస్**



మాజీ ఎమ్మెల్యే ములుగు టైగర్ దివంగత నాయకుడు చర్ప భోజరావు కృషి తోనే 1996 లోనే ఏటూరునాగారం కు బస్సు డిపో మంజూరు చేసి నిర్మించారు అని కానీ అప్పుడు ఉన్న పరిస్థితి వల్ల వరంగల్ 2 బస్సు డిపో అని హన్మకొండ లో బస్సు డిపో ని నడిపించారు అని ములుగు నియోజకవర్గం లో బస్సు చూడని అనేక మారుమూల గ్రామాలకు కూడా బస్సు రవాణా సౌకర్యాలు కల్పించిన ప్రజలు మర్చిపోని గొప్ప నాయకుడు చర్ప భోజరావు అని ఆ తర్వాత ఎమ్మెల్యే గా అయినా వాళ్ళు చర్ప భోజరావు కు మంచి పేరు వస్తుంది అని బస్సు డిపో విషయం పట్టించుకోలేదు అని ఫోటో లకే పరిమితం అవుతున్నారు అని విమర్శలు సందించారు రాష్ట్రము లో బస్సు డిపో కూడా లేని జిల్లా గా ములుగు ఉంది అని ఇది నిజం గా సిగ్గు పడాల్సిన అని దేవా నాయక్ అన్నారు


# పెరుగుతున్న ఊపిరితిత్తుల వంశపారం పర్య క్యాన్సర్ల ముప్పు

**ముందస్తు స్క్రీనింగ్ అత్యాధునిక చికిత్సలు అవసరం**
**డాక్టర్ కంచర్ల హరీష్**

**హన్మకొండ / జై భీమ్ న్యూస్ :**

ఒకప్పుడు ఊపిరితిత్తులు క్యాన్సర్ అంటే కేవలం ధూమపానానికి మాత్రమే సంబంధించిందని భావించేవారు. కానీ ప్రస్తుతం ధూమపానం చేయని వారిలో యువతుల కూడా ఈ వ్యాధి ఎక్కువగా నిర్ధారణ అవుతుండడం వైద్యం నిపుణులలో తీవ్రతను కలిగిస్తుంది కన్సల్టెంట్ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్ డాక్టర్ కంచర్ల హరీష్ అన్నారు. గురువారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కంచర్ల హరీష్ మాట్లాడుతూ ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులు ప్రొఫైల్లో గణనీయమైన మార్పును మేము చూస్తున్నాం. ధూమపానం చేయని వారు యువకుల్లో కూడా ఎక్కువగా వ్యాధి బారిన పడుతున్నారు. ముఖ్యంగా వంశపరశీపర్య క్యాన్సర్లలో జన్యుపరమైన కారణాలు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తు స్క్రీనింగ్ చేయడం వలన లక్షణాలు కనిపించక ముందే ముప్పు పొంచి ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చు. ఇది చికిత్స ఫలితాలను గణనీయంగా మెరుగుపడుతుంది అని అన్నారు. యశోద గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ గత మూడు శతాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ రాజ్ కుమార్ మిశ్రా, అసిస్టెంట్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, బుర్ర రాజశేఖర్ గౌడ్,బుర్ర రాజు కుమార్ లు కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో సెంట్ పీటర్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### ఉదయపాల్ రెడ్డి టాపర్





**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

సీబీఎస్ఈ 10వ తరగతి 2026 ఫలితాల్లో హనుమకొండలోని సెంట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ ఫలితాల్లో సిహెచ్ ఉదయపాల్ రెడ్డి 481 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారు. ఆయన సాధించిన ఈ విజయంతో పాఠశాల వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. మ్యాథ్యూస్ రెడ్డి, డాక్టర్ జి. సునీత రెడ్డి, జీసస్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ గోపు జోజి రెడ్డి, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఉదయపాల్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఈ విజయం మరోసారి నిరూపించిందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని స్కూల్ యాజమాన్యం ఆకాంక్షించింది.

## సీతక్క పంపిన లీగల్ నోటీసులపై తీవ్రఖండన

### అధికారాన్ని ఎప్పుడుగా వాడుకుంటున్నారని ఆరోపణలు.

### ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి

**మంగపేట ఏప్రిల్ 16: మన భద్రాద్రి న్యూస్ గుగ్గిళ్ల సురేష్ రిపోర్టర్**



ఎలాంటి అవినీతి జరగనప్పుడు ఎందుకు అంత భయపడుతున్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ మీద మీరు చేసిన అసత్య ఆరోపణల సంగతేంటి తెలంగాణ రాష్ట్రం కోసం 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసిన కెసిఆర్ కు నోటీస్ లు ఇవ్వడం మీ మూర్ఖత్వానికి నిదర్శనం ఆకాశం మీద ఉమ్మితే తిరిగి ఆది తన మీదే పడుతుంది అని మంత్రి సీతక్క తెలుసుకోవాలి అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు విషయంలో కుంభకోణాన్ని బయటపెట్టిన నేపథ్యంలో మంత్రి సీతక్క మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటీస్ లు పంపించడం తన మూర్ఖత్వానికి నిదర్శనం ఫోన్ల కొనుగోలు విషయం లో అవినీతి జరగనప్పుడు భాజప్త విచారణ జరిపించాల్సింది పొయ్యి ప్రశ్నించిన వారికి నోటీసులు ఇవ్వడం ఏంటి అని ఆమె ప్రశ్నించారు గతం లో ప్రతిపక్షం లో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద ప్రగతి భవన్ మీద ఇదే సీతక్క అసత్య ఆరోపణలు ఎన్నో చేశారు అయిన ఏనాడు నోటీస్ లు ఇవ్వలేదు భాజప్త తప్పు జరిగితే ఎంక్వైరీ చెయ్యమన్నారు తప్ప అంగన్వాడిలకి 5జి ఫోన్లు ఇస్తున్నాం అని ప్రచారం చేసి 4జి మొబైల్ ఫోన్లు ఇచ్చింది వాస్తవం కదా సీతక్క సాంసంగ్ గాలక్సీ ఏ06 మోడల్ ఫోన్ మార్కెట్ రేట్ కి మద్యలో భారీ వ్యత్యాసం ఏంటి అని ఆమె ప్రశ్నించారు అధికారంలోకి వచ్చిన మొదటి నుండి ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీల మీద కాకుండా కేసీఆర్ ప్రతిష్ట ఎలాగైనా దెబ్బ తీయాలని చూస్తుంది అని అన్నారు ఆకాశం మీద ఉమ్మితే తిరిగి ఆది తన మీదే పడుతుంది అని బడే నాగజ్యోతి అన్నారు

# సురక్షిత ప్రయాణాలే అరైవ్ అలైవ్ కార్యక్రమం లక్ష్యం





### అరైవ్ అలైవ్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన

### రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (సీఐడీ), ఉమెన్ సేఫ్టీ వింగ్, యాంటీ కరప్షన్ బ్యూరో డైరెక్టర్ జనరల్, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ డైరెక్టర్ చారు సిన్హా

### హనుమకొండ జిల్లా భీమారం సమీపంలోని కె ఎల్ ఎన్ ఫంక్షన్ హాలులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం

### కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, డిటిసి సురేష్ రెడ్డి తదితరులు

**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

రోడ్డు ప్రమాదాల బారీన పడకుండా ఉండేందుకు వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించేలా అవగాహన కల్పించడమే "అరైవ్ అలైవ్" కార్యక్రమం లక్ష్యమని రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (సీఐడీ), ఉమెన్ సేఫ్టీ వింగ్, యాంటీ కరప్షన్ బ్యూరో డైరెక్టర్ జనరల్, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ డైరెక్టర్ చారు సిన్హా తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా భీమారం పరిధిలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాలులో వరంగల్ పోలీస్ కమిషనరేట్, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీజీపీ చారు సిన్హా, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభంలో రోడ్డు ప్రమాదాల కారణాలు, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై వీడియోలు, స్కిట్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రుత్విక్ అనే బాలుడు తన తండ్రి హెల్మెట్ ధరించకపోవడంతో జరిగిన ప్రమాదంలో మరణించారని చెప్పి అందరిని ఆలోచింపజేశాడు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ చారు సిన్హా మాట్లాడుతూ, "అరైవ్ అలైవ్" కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తెలుసుకుని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడమేనని పేర్కొన్నారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సురక్షిత ప్రయాణం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్ వల్ల తమతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను బాధ్యతగా పాటిస్తే మనం మాత్రమే కాకుండా ఇతరులు కూడా సురక్షితంగా ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఈ కార్యక్రమం ద్వారా నేర్చుకున్న విషయాలను అడగగా, రుత్విక్‌తో పాటు పలువురు విద్యార్థులు, యువకులు స్పందిస్తూ ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఓవర్‌టేకింగ్ చేయకపోవడం, ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం వంటి అంశాలను తెలుసుకున్నామని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 13న "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రారంభించామని, 18వ తేదీ వరకు ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రైవేట్ బస్సు డ్రైవర్లకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, వారం రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, డ్రైవర్లకు కళ్లద్దాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో తమ కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులను గుర్తుంచుకుని బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. పాఠశాలలు, మండల విద్యాధికారులతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేస్తున్నామని చెప్పారు. మెడికల్ క్యాంపులు, హ్యూమన్ చైన్‌లు, పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమాల ద్వారా ప్రజల్లో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాటు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చిన్నచిన్న జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి సురేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జనవరిలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా కూడా రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సురక్షిత రోడ్డు ప్రయాణం కోసం నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహించగా ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను బహూకరించారు. పలువురు ద్విచక్ర వాహనదారులకు అతిథుల చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేశారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తామని కార్యక్రమానికి హాజరైన వాహనదారులు, బస్సు డ్రైవర్లు, సర్పంచులు, ప్రజలతో ప్రమాణం చేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. సురక్షిత డ్రైవింగ్‌కు ఆదర్శంగా నిలిచిన ఉమ్మడి వరంగల్ జిల్లా డ్రైవర్లకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ధార కవిత, అంకిత్ కుమార్, వరంగల్ ఏఎస్పి శుభం, ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎంవిఐలు వేణుగోపాల్, శోభన్ బాబు, కిషోర్ బాబు, ఇతర అధికారులు, వివిధ సంస్థల వాహనాల డ్రైవర్లు, ప్రజలు సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న డా. బండి రజనీకుమార్‌కు ఘన జన్మదిన శుభాకాంక్షలు





### జన్మదిన సందర్భంగా కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**హైద్రాబాద్, ఏప్రిల్ 16, 2026 (జై భీమ్ న్యూస్)**

హాసన్‌పర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా. బండి రజినీకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్ నందినగర్‌లోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు డా. బండి రజినీకుమార్ సేవలను ప్రశంసిస్తూ, ప్రజలకు చేరువగా ఉండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ, పార్టీ పట్ల నిబద్ధత, అభివృద్ధి పట్ల అంకితభావం ప్రశంసనీయమని అభినందించారు. అదేవిధంగా, కేటీఆర్ తో జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలు, స్థానిక సమస్యలు వంటి పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ ప్రజల నమ్మకాన్ని మరింత పెంపొందించుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు, కాకతీయ యూనివర్సిటీ నాయకులు జట్టి రాజేందర్, కొమురయ్య, బండ సాగర్ రెడ్డి, చరణ్, సంపత్ తదితరులు పాల్గొని డా. బండి రజినీకుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

## అదనపు డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ కమిషనర్

**వరంగల్, 16 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సీఐడీ, ఏసీబీ, ఉమెన్ సేఫ్టీ విభాగాల అదనపు డీజీపీ చారు సిన్హా గురువారం హనుమకొండకు విచ్చేశారు. రోడ్డు రవాణా శాఖ మరియు వరంగల్ పోలీస్ కమిషనరేట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "ఆరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఆమె హనుమకొండలోని పోలీస్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై సంక్షిప్తంగా చర్చించారు. అదనపు డీజీపీని కలిసిన వారిలో డీసీపీలు ధార కవిత, అంకిత్ కుమార్, ఏఎస్పీ శుభం, ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, సీఐడీ అదనపు ఎస్పీ జితేందర్, ఏసీబీ డీఎస్పీ సాంబయ్యతో పాటు సీఐడీ, ఏసీబీ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఎక్సైజ్ శాఖలో బదిలీల వివాదం ముదురుతోంది







**డిప్యూటీ కమిషనర్ భావోద్వేగ లేఖ సంచలనం**
**ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ను మానసికంగా వేధించిన ఎక్సైజ్ కమిషనర్**
**ఇడియట్, యూస్ లెస్ ఫెలో, వెధవ అనే మాటలతో చెలరేగిన కమిషనర్**
**కమిషనర్ మాటలకు గుండెపోటుతో ఆసుపత్రిలో డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి చేరిక**
**ఆకలితోనైనా ఉంటాను కానీ ఆత్మాభిమానం చంపుకొని బ్రతకలేనని తన జాబ్ కి రిజైన్ చేసిన సోమిరెడ్డి**
**పెన్‌డౌన్‌కు సిద్ధమవుతున్న ఎక్సైజ్ సిబ్బంది**

**నిజామాబాద్ / జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ ఎక్సైజ్ శాఖలో ఇటీవల జరిగిన కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల బదిలీలపై కొనసాగుతున్న వివాదం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇప్పటికే ఉద్యోగుల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో, నిజామాబాద్ డివిజన్‌కు చెందిన డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి భావోద్వేగ ప్రకటన శాఖలో కలకలం రేపుతోంది.

**బదిలీల వివాదం కొనసాగుతున్న అసంతృప్తి**

శాఖలో అమలైన బదిలీలు జీవో 317 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 2018 ప్రకారం చేపట్టినప్పటికీ, ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ, వ్యక్తిగత సమస్యలు, దూర ప్రాంతాలకు బదిలీలు వంటి అంశాలు వారిని ఆందోళనకు గురిచేస్తున్నాయి.

**“జిల్లా నిబంధన”పై ఆరోపణలు**

కేవలం కానిస్టేబుళ్లకే వర్తించే విధంగా “జిల్లా నిబంధన” అమలు చేయడం వివక్షపూరితమని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. పై అధికారులకు వర్తించని నిబంధనలు తమపై అమలు చేయడం అన్యాయమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి భావోద్వేగ ప్రకటన**

ఈ నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి విడుదల చేసిన వాట్సాప్ సందేశం శాఖలో సంచలనం సృష్టించింది. ఆయన తన ప్రకటనలో ఉన్నతాధికారులు, మిత్రులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ, తన ఆరోగ్యం మెరుగుపడుతున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఒక ఉన్నతాధికారి తనను తీవ్ర అవమానకర పదాలతో దూషించారని, “ వెధవ”, “ఇడియట్”, “యూసిలెస్ ఫెలో” వంటి పదాలతో సుమారు 10 నిమిషాల పాటు అవమానించారని పేర్కొన్నారు. ఈ ఘటన తనను తీవ్ర మానసిక వేదనకు గురి చేసిందని తెలిపారు. అదే గదిలో ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నప్పటికీ, ఈ పరిస్థితిని ఎదుర్కోవాల్సి రావడం తనకు తీవ్ర అవమానంగా అనిపించిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రశ్నించాలని భావించినప్పటికీ, ఇతరుల మౌనం, భయం తనను మరింత కలచివేసిందని తెలిపారు.

**మానసిక ఆవేదన - ఆసుపత్రి పాలైన అధికారి**

ఈ ఘటన అనంతరం తీవ్ర మానసిక ఒత్తిడికి గురై కుప్పకూలిపోయినట్లు, సహచరులు ఆసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. తనను ఆదుకున్న సహచరులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఆత్మాభిమానం - ఉద్యోగం**

సోమిరెడ్డి తన ప్రకటనలో ఆత్మాభిమానానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. “ఆకలితోనైనా చస్తాం కానీ ఆత్మాభిమానం వదులుకోలేం” అనే కాళోజీ నారాయణరావు మాటలను స్మరించుకుంటూ, ఆత్మగౌరవం కంటే ఉద్యోగం ముఖ్యమేమీ కాదని స్పష్టం చేశారు. 30 సంవత్సరాల సేవ అనంతరం, ఈ పరిస్థితుల్లో శాఖలో కొనసాగడం సాధ్యం కాదని భావించి ఉద్యోగాన్ని వీడే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

**శాఖలో వాతావరణంపై ప్రశ్నలు**

ఈ ఘటనతో ఎక్సైజ్ శాఖలో ఉన్న పని వాతావరణం, ఉద్యోగుల పట్ల ఉన్న వ్యవహారం, పరిపాలనా విధానాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉద్యోగుల్లో భయం, మౌనం పెరుగుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ జోక్యం అవసరం ప్రస్తుతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బదిలీలపై సమగ్ర సమీక్ష వివక్ష ఆరోపణలపై విచారణ ఉద్యోగుల గౌరవం, సంక్షేమంపై దృష్టి శాఖలో సానుకూల వాతావరణం కల్పించడం వంటి అంశాలపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. తెలంగాణ ఎక్సైజ్ శాఖలో బదిలీల వివాదం, ఇప్పుడు ఒక వ్యక్తిగత గౌరవం, పరిపాలనా వ్యవస్థపై నమ్మకం వంటి అంశాలకు దారి తీసింది. ఉద్యోగుల ఆందోళనలు, ఒక ఉన్నతాధికారిపై వచ్చిన ఆరోపణలు నేపథ్యంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి.

# తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు శుభవార్త..

**రెండు కొత్త రైళ్లు ప్రకటించిన రైల్వే శాఖ**
**చర్లపల్లి-నర్సాపురం, నర్సాపురం-తిరుపతి మధ్య కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు**
**ఇప్పటికే ఉన్న ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ సర్వీసులుగా మార్చిన రైల్వే శాఖ**
**ఇండోర్-లింగంపల్లి-ఇండోర్ హంసఫర్ ఎక్స్‌ప్రెస్‌ను చర్లపల్లి వరకు పొడిగింపు**
**వారానికి మూడు రోజుల నుంచి రోజువారీ సర్వీసుగా మారిన కాకినాడ ఎక్స్‌ప్రెస్**
**ఏప్రిల్ చివరి వారం నుంచే అమల్లోకి రానున్న కొత్త రైళ్లు, మార్పులు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య ప్రయాణించే రైల్వే ప్రయాణికులకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ శుభవార్త అందించింది. ప్రయాణికుల రద్దీ, అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండు కొత్త వారపు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే నడుస్తున్న కొన్ని ప్రత్యేక రైళ్లను క్రమబద్ధీకరించడంతో పాటు మరికొన్ని రైళ్ల సేవలను పొడిగించింది. దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసిన వివరాల ప్రకారం చర్లపల్లి-నర్సాపురం-చర్లపల్లి (17061/17062) వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును కొత్తగా ప్రకటించారు. ఇది ఇప్పటివరకు నడుస్తున్న ప్రత్యేక రైలు స్థానంలో రెగ్యులర్ సర్వీసుగా నడుస్తుంది. మే 2 నుంచి ప్రతి శనివారం రాత్రి 7:50 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు నర్సాపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు నర్సాపురంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7:50 గంటలకు చర్లపల్లికి వస్తుంది. ఈ రైలు నల్గొండ, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, వీరవాసరం, పాలకొల్లు స్టేషన్లలో ఆగుతుంది. అలాగే, నర్సాపురం-తిరుపతి-నర్సాపురం (17428/17427) మధ్య మరో వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును కూడా ప్రవేశపెట్టారు. ఏప్రిల్ 27 నుంచి ప్రతి సోమవారం సాయంత్రం 3:50 గంటలకు నర్సాపురంలో బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 3:40 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మే 3 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 10:10 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు నర్సాపురం చేరుకుంటుంది. ఈ రైలు పాలకొల్లు, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. వీటితో పాటు రైల్వే బోర్డు మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇండోర్-లింగంపల్లి-హంసఫర్ ఎక్స్‌ప్రెస్‌ను (20916/20915) చర్లపల్లి వరకు పొడిగించారు. ఈ మార్పు ఏప్రిల్ 25 నుంచి అమల్లోకి వస్తుంది. కాకినాడ టౌన్-లింగంపల్లి ఎక్స్‌ప్రెస్‌ను (12775/12776) వారానికి మూడు రోజుల నుంచి రోజువారీ సర్వీసుగా మార్చారు. ఈ రైలుకు సామర్లకోటలో అదనపు హాల్ట్‌ను కూడా కేటాయించారు. ఈ మార్పులు ఏప్రిల్ 21 నుంచే అమల్లోకి రానున్నాయి. ఈ కొత్త రైళ్లు, మార్పులతో తెలుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ మరింత మెరుగుపడనుంది.

## మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన అసదుద్దీన్ ఒవైసీ

**సాహిర్ లుధియాన్వి రాసిన కవితను సభలో వినిపించిన అసదుద్దీన్**
**బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్న అసదుద్దీన్**
**ఇది ముస్లిం ప్రాతినిథ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆరోపణ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును మజ్లిస్ పార్టీ వ్యతిరేకించింది. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఈ రోజు మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. సభలో వివిధ పార్టీలు డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించాయి. మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించారు. ఈ బిల్లును నిరసిస్తూ ఆయన సాహిర్ లుధియాన్వి రాసిన ఒక కవితను లోక్ సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఈ చర్య మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది కాదని, ముస్లిం ప్రాతినిథ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆరోపించారు. ఈ బిల్లు జనాభా ఎక్కువగా ఉన్నరాష్ట్రాలకు మరింత అధికారం ఇస్తుందని అన్నారు. డీలిమిటేషన్ బిల్లుపై ఆయన మాట్లాడుతూ, బిల్లు ప్రజాస్వామ్య, సమాఖ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. దక్షిణాది ప్రాంతాలకు సభలో ప్రాతినిథ్యం లేకుండా ఈ బిల్లు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే సహా వివిధ పార్టీలు వ్యతిరేకించాయి.

## కేరళలో లోక్ సభ స్థానాలను తగ్గించమని రేవంత్ రెడ్డి కోరాలి: రాంచందర్ రావు

**కేరళలో 20 లోక్ సభ స్థానాలు ఉంటే తెలంగాణలో 17 ఉన్నాయన్న రాంచందర్ రావు**
**ముందు కేరళలో సీట్లు తగ్గించాలని అడగాలని సవాల్**
**కాంగ్రెస్ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాలకు తక్కువ సీట్లు ఇచ్చిందని ఆరోపణ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సవాల్ విసిరారు. కేరళలో 20 లోక్ సభ స్థానాలు ఉంటే, తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయని గుర్తు చేశారు. మొదట కేరళలో లోక్ సభ సీట్లను తగ్గించాలని రేవంత్ రెడ్డి అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాలకు తక్కువ సీట్లు ఇచ్చారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌లు అమలు చేయాలని, డీలిమిటేషన్ చేపట్టాలని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ కొత్త పార్లమెంటు భవనంలోనే కోరారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు వారే వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. 543 సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ ఇప్పుడు కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గిందని, ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి వింత వాదన చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

## ధూమపానం చేయనివారిలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ పెరుగుతోంది: డా. కంచర్ల హరీష్

**పెరుగుతున్న వంశపారంపర్య క్యాన్సర్ల ముప్పు**
**ముందస్తు స్క్రీనింగ్, అత్యాధునిక చికిత్సలు అవసరం**




**హన్మకొండ, ఏప్రిల్ 16 (జై భీమ్ న్యూస్)**

ఒకప్పుడు ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను కేవలం ధూమపానంతోనే సంబంధం ఉన్న వ్యాధిగా భావించేవారని, ప్రస్తుతం ధూమపానం చేయని వారిలో కూడా, ముఖ్యంగా యువతలో ఈ వ్యాధి పెరుగుతున్నట్టు కనిపించడం ఆందోళన కలిగిస్తోందని యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కంచర్ల హరీష్ తెలిపారు. గురువారం హనుమకొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగుల ప్రొఫైల్‌లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. ధూమపానం చేయని వ్యక్తులు, యువతలో కూడా ఈ వ్యాధి అధికంగా నిర్ధారణ అవుతోందని వెల్లడించారు. ప్రత్యేకంగా వంశపారంపర్య క్యాన్సర్లలో జన్యుపరమైన కారణాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తు స్క్రీనింగ్ చేయడం ద్వారా లక్షణాలు కనిపించకముందే ముప్పులో ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చని తెలిపారు. దీంతో చికిత్స ఫలితాలు గణనీయంగా మెరుగుపడతాయని చెప్పారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అనేక సంవత్సరాలుగా వివిధ వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ రాజ్ కుమార్ మిశ్రా, అసిస్టెంట్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హైదరాబాద్ : (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై గురువారం ఢిల్లీ పార్లమెంట్ రాజ్యసభ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్,టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు లతో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆశయాల సాధనలో రాజ్యసభ సభ్యునిగా ఆయన సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాభినందనలు తెలిపారు. వేం నరేందర్ రెడ్డి ఎన్నిక తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని, రాజ్యసభ వేదికగా రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.


## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర అడిషనల్ డీజీపి చారు సిన్హా



**వరంగల్, 16 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లోని ప్రసిద్ధ భద్రకాళి ఆలయంలో రాష్ట్ర అడిషనల్ డీజీపి చారు సిన్హా దర్శనం చేసుకున్నారు. ఆమెతో పాటు ఏసీపీ శుభం ప్రకాష్, అడిషనల్ ఎస్పీ మనిషా కూడా పాల్గొన్నారు. ముందుగా వారు ఆలయ పరిసరాల్లోని వల్లభ గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు టక్కరు సత్యమయ్య, ధర్మకర్త నుపునూరి వీరన్నలు వారికి అమ్మవారి శేష వస్త్రంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE




# ఆ ఫొటోలో పవన్ కల్యాణ్ పక్కన ఉన్నది నేను కాదు..

**ఏళ్లనాటి అపోహకు తెరదించిన అన్నా కొణిదెల**
**పవన్ కల్యాణ్ పక్కన ఉన్న విదేశీ మహిళ ఫొటోపై స్పందించిన అన్నా కొణిదెల**
**ఆ ఫొటోలో ఉన్నది తాను కాదని, అమెరికన్ నటి డానా మార్క్స్ అని వెల్లడి**
**'తీన్ మార్' సినిమా వేడుక నాటి ఫొటోతో ఏళ్లుగా తప్పుడు ప్రచారం**
**సోషల్ మీడియాలో జరుగుతున్న అపోహకు తన పోస్టుతో ఫుల్ స్టాప్ పెట్టిన వైనం**
**నేనెప్పుడూ నటిగా, మోడల్‌గా పనిచేయలేదని స్పష్టం చేసిన అన్నా**

జనసేన అధినేత, నటుడు పవన్ కల్యాణ్ అర్ధాంగి అన్నా కొణిదెల (అన్నా లెజినోవా), సోషల్ మీడియాలో తన గురించి ఏళ్లుగా జరుగుతున్న ఓ తప్పుడు ప్రచారానికి తాజాగా ఫుల్ స్టాప్ పెట్టారు. పవన్ పక్కన ఓ విదేశీ మహిళ ఉన్న ఫొటోను చూపిస్తూ, ఆమే అన్నా లెజినోవా అని చాలాకాలంగా ఆన్‌లైన్‌లో ప్రచారం జరుగుతోంది. ఈ అపోహను నివృత్తి చేస్తూ, అన్నా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అధికారికంగా స్పష్టత ఇచ్చారు. ఓ పాత ఫొటోపై స్పందిస్తూ ఆమె, "ఈ అందమైన మహిళ నేను కాదు" (ఞ్రఊఅం ఎముఖ్ఆటబశ్రీ షశీఝఅ అం అశీ ఎవ) అని పేర్కొన్నారు. "ఈ పొరపాటును మొదట ఎవరు చేశారో నాకు తెలియదు. ఈ ఫొటోలో ఉన్న మహిళ పేరు డానా మార్క్స్. నా జీవితంలో నేను ఎప్పుడూ మోడల్‌గా కానీ, నటిగా కానీ పనిచేయలేదు" అని ఆమె వివరించారు. ఈ పోస్టుతో ఇంటర్నెట్‌లో చాలాకాలంగా ఉన్న ఓ కన్ఫ్యూజన్‌కు తెరపడింది. వాస్తవానికి ఈ వైరల్ ఫొటో 2011లో వచ్చిన 'తీన్ మార్' సినిమా ఆడియో విడుదల వేడుక నాటిది. అందులో పవన్ కల్యాణ్ పక్కన ఉన్నది ఆ చిత్రంలో 'మిచెల్' అనే చిన్న పాత్ర పోషించిన అమెరికన్ నటి డానా మార్క్స్. ఆమె "బార్బీ బొమ్మకి" పాటలో కూడా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. డానా మార్క్స్ అమెరికాకు చెందిన ప్రముఖ థియేటర్ ఆర్టిస్ట్, సింగర్. ప్రస్తుతం ఆమె అమెరికాలోని డ్యూక్ యూనివర్సిటీలో నటనలో శిక్షణ ఇస్తూ తన వృత్తిని కొనసాగిస్తున్నారు. ఇద్దరూ విదేశీయులు కావడంతో చాలామంది డానా మార్క్స్‌ను అన్నా లెజినోవాగా పొరబడ్డారు. పవన్, అన్నా లెజినోవా తొలిసారి 'తీన్ మార్' సినిమా షూటింగ్ సమయంలోనే కలుసుకున్నారు. అయితే, ఆమె ఆ సినిమాలో నటిగా కాకుండా ప్రొడక్షన్ విభాగంలో పనిచేశారు. ఆ పరిచయం ప్రేమగా మారి, 2013 సెప్టెంబర్ 30న హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో హిందూ వివాహ చట్టం ప్రకారం వీరి వివాహం జరిగింది. ఈ దంపతులకు కుమార్తె పొలెనా అంజనా పవనోవా, కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఉన్నారు. వివాహం తర్వాత చాలా కాలం పాటు ప్రైవేట్‌గా ఉన్న అన్నా, ఇటీవల పవన్ రాజకీయ ప్రయాణంలో, కుటుంబ వేడుకల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తాజా వివరణతో పవన్ వ్యక్తిగత జీవితంపై సాగుతున్న ఒక సుదీర్ఘ అపోహకు ముగింపు పలికినట్లయింది.

# నాన్నే నా రియల్ హీరో.. ఆ విషయం ఆయనను చూసే నేర్చుకున్నా: రామ్ చరణ్




**ప్రతిష్ఠాత్మక 'ఈ స్క్వైర్ ఇండియా' మ్యాగజైన్ కవర్‌పై రామ్ చరణ్**
**నా జీవితంలో అసలైన హీరో నాన్నేనని వ్యాఖ్య**
**షూటింగ్స్ కోసం చిరంజీవి రోజుకు 4 గంటలే నిద్రపోయేవారని వెల్లడి**
**కుటుంబం, వృత్తిని సమన్వయం చేసుకోవడం తండ్రి నుంచే నేర్చుకున్నానన్న చరణ్**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరో అంతర్జాతీయ గుర్తింపును తన ఖాతాలో వేసుకున్నారు. తాజాగా ఆయన ప్రతిష్ఠాత్మక 'ఈ స్క్వైర్ ఇండియా' మ్యాగజైన్ కవర్‌పై చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన తండ్రి, మెగాస్టార్ చిరంజీవి గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "నా జీవితంలో నిజమైన హీరో నాన్నే" అని గర్వంగా చెబుతూ, ఆయన వ్యక్తిగత, వృత్తిగత జీవితం తనపై చూపిన ప్రభావాన్ని వివరించారు. నాన్న వారసత్వం తమకు సులభంగానే అందినా, ఆయన పడిన కష్టం మాత్రం అపారమని చరణ్ పేర్కొన్నారు. సినిమాల కోసం చిరంజీవి ఎంతగా కష్టపడతారో వివరిస్తూ, "కొన్నిసార్లు షూటింగ్‌ల సమయంలో రోజుకు కేవలం నాలుగు గంటలు మాత్రమే నిద్రపోయిన సందర్భాలు ఉన్నాయి. వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావం అలాంటిది" అని గుర్తు చేసుకున్నారు. అంతటి బిజీ షెడ్యూల్‌లో కూడా చిరంజీవి కుటుంబానికి సమయం కేటాయించడంలో ఎప్పుడూ రాజీ పడలేదని రామ్ చరణ్ వెల్లడించారు. మూడు రోజులు విరామం దొరికినా వెంటనే కుటుంబంతో గడపడానికే ఆయన ప్రాధాన్యత ఇచ్చేవారని, ఆయన క్రమశిక్షణ తనకు స్ఫూర్తిగా నిలిచిందని చెప్పారు. ఎంతటి స్టార్‌డమ్ ఉన్నప్పటికీ, ఇంట్లో మాత్రం చిరంజీవి ఒక సాధారణ తండ్రిలాగే ఉంటారని కొనియాడారు. పరిశ్రమలో కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని చెప్పారు. జీవితంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగే చిరంజీవి తత్వం తనపై ఎంతో ప్రభావం చూపిందని, తాను కూడా అదే మార్గాన్ని అనుసరిస్తున్నానని పేర్కొన్నారు. వృత్తిపరమైన బాధ్యతలు, కుటుంబ బంధాలను సమన్వయం చేసుకోవడం ఎలాగో తన తండ్రిని చూసే నేర్చుకున్నానని రామ్ చరణ్ వివరించారు. ఇక కెరీర్ విషయానికొస్తే, రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సనా దర్శకత్వంలో 'పెద్ది' అనే చిత్రంలో నటిస్తున్నారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తి కావొచ్చింది. ప్రేక్షకులకు మరింత మెరుగైన థియేట్రికల్ అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని ఏప్రిల్ నుంచి జూన్‌కు వాయిదా వేసినట్లు ఇటీవల మేకర్స్ ప్రకటించారు.



# తన ఫొటోలతో ప్రచారం చేసుకున్నారంటూ తమన్నా పిటిషన్..

**కొట్టివేసిన హైకోర్టు**
**తమన్నా, పవర్ సోప్స్ మధ్య 2008లో కుదిరిన ఒప్పందం**
**2009 అక్టోబర్ వరకు ప్రచారానికి అనుమతి**
**2010-11లలోనూ పవర్ సోప్స్ తన ఫొటోలతో ప్రచారం చేసిందని కోర్టుకు వెళ్లిన తమన్నా**
**సాక్ష్యాలు చూపలేదంటూ పిటిషన్ కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు**

'పవర్ సోప్స్' కంపెనీపై ప్రముఖ సినీ నటి తమన్నా దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. తన ఆరోపణలకు సంబంధించి ఆమె తగిన సాక్ష్యాలు చూపలేకపోవడంతో న్యాయస్థానం పిటిషన్‌ను తోసిపుచ్చింది. బ్రాండ్ ప్రమోషన్స్‌కు సంబంధించి తమన్నా, పవర్ సోప్స్ కంపెనీ మధ్య 2008లో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం 2009 అక్టోబర్ వరకు తమన్నా ఫొటోలతో పవర్ సోప్స్ ప్రచారం చేసుకోవడానికి అనుమతి ఉంది. అయితే ఒప్పందం గడువు ముగిసినప్పటికీ 2010-2011 మధ్య ఈ సంస్థ తన ఫొటోలను అనుమతి లేకపోయినప్పటికీ ఉపయోగించుకుందని తమన్నా ఆరోపించారు. ఇందుకు గాను తనకు రూ.1 కోటి పరిహారం నష్టపరిహారం ఇప్పించాలని కోర్టును ఆశ్రయించారు. అయితే ఇందుకు సంబంధించి సాక్ష్యాలు చూపలేదంటూ కోర్టు తమన్నా పిటిషన్‌ను కొట్టివేసింది.